నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం నవంబర్ 29. 2024 www.navatelangana.com

రైతులను ఆకర్షిస్తున్న కొత్త ఆవులు గేదెలు

నవతెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పురం మండలం అమిస్తాపూర్ గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న రైతుల పండుగలు అత్యుత్తమ జెన్యూ లక్షలతో కూడిన ఆవులు గేదెలు రైతులను ఆకర్షిస్తున్నాయి.

పాలమూర్ జెనెటిక్స్ సర్వీసెస్: భారత పశు సంరక్షణలో ఉత్పత్తి చేయబడ్డ ఈ కొత్త రకం పశువులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అక్కడే నిర్వాహకులు రైతులకు వివరిస్తున్నారు. పశుసంపద ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్న యజమాన్యం ఎస్వీఎస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి డాక్టర్ రామ్ రెడ్డి ఇరువురు అన్నదమ్ములు అక్కడే ఉండి రైతులకు వివరించడం అందర్నీ ఆశ్చర్యపరుస్తుంది.

రైతులకు ఇచ్చిన మాట తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుంది : రైతు భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- నవాబ్ పేట



రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని రైతు భూపాల్ రెడ్డి అన్నారు. నవాబ్ పేట మండల పరిధిలోని కారు కొండ గ్రామానికి చెందిన రైతు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తాము చెప్పినట్టుగా సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ రైతుల ఖాతాలో జమ చేయటం జరిగిందని ఖరీఫ్ (2024-25) సీజన్ లో పండించిన 115.600 క్వింటాల సన్న వడ్లను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయటమే కాకుండా ముందుగా ఇచ్చిన మాట ప్రకారం క్వింటాకు 500 బోనస్ కూడా ఇచ్చినందుకు తన ఖాతాలో 57800 రూపాయలు రైతు భూపాల్ రెడ్డి ఖాతాలో జమ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని కొనియాడారు.

ప్రజా విజయోత్సవ సభలో రైతులకు అవగాహన

నవతెలంగాణ -రాజాపూర్



ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతుల కార్యక్రమం బహిరంగ సభలా కాకుండా వారికి అవగాహన కల్పించే రైతు సదస్సుగా నిర్వహించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని కాంగ్రెస్ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. ఈ విజయోత్సవ సభలో రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, మెళకువలపై అవగాహన కల్పించే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా గురువారం రాజాపూర్ మండలం నుంచి పలువురు రైతులను ఈ రైతు అవగాహన సదస్సుకు తీసుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఖానాపూర్ శేఖర్ గౌడ్, గోనెల రమేష్, నజీర్ బేగ్, మల్లెపల్లి అశోక్, శ్యాంసుందర్ రెడ్డి, ఖానాపూర్ మైపాల్ రెడ్డి, కుమ్మరి వెంకటయ్య, వెంకటయ్య, మల్లేష్, చెన్నయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు రైతులు ఉన్నారు.

రైతు సదస్సులో నవాబుపేట్ కాంగ్రెస్ నాయకులు..

నవతెలంగాణ నవాబ్ పేట

మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ దగ్గర రైతులకు ఆధునిక వ్యవసాయంపై సదస్సు కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్, కాంగ్రెస్ యువత అధ్యక్షుడు రాజశేఖర్ పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ దర్పల్లి గ్రామ అధ్యక్షుడు మచ్చేందర్ సందర్శించారు.

ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల పరిధిలోని కామారం గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో ఐదు లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డును ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు నవాజ్ రెడ్డితో గోపాల్ గ్రామస్తులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల అభివృద్ధికి వడివడిగా అడు గులు ముందుకు సాగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుం దన్నారు.గడిచిన సంవత్సరం పాటు అభివృద్ధి సంక్షేమ పథకాల వినియోగంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని.మరో నాలుగు ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభు త్వం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ పరమేష్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ముస్లిం ఫాతిమా బేగం వయస్సు 30 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలిసిన వెంబడే ఆశన్న రూ.4 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సాకలి చెన్నప్ప,గుల ఆంజనేయులు,సర్వర్‌పాషా,చాంద్ పాషా,పెద్ద పకీరయ్య,మాలపెంటయ్యచొప్పరిభీమయ్యగ్రామస్తులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఇప్పటూర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని ఇప్పటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా స్థాయిలో జిల్లా కేంద్రంలోని స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఇప్పటూర్ విద్యార్థులు జశ్వంత్ యం వైష్ణవి పవన్ తేజ మొదటి బహుమతి సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు. మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు డీఈఓ ప్రవీణ్ కుమార్ బహుమతులు అందజేశారు.రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు ఆ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎజెండా

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి.

నవతెలంగాణ- నవాబ్ పేట



జడ్చర్ల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎజెండా అని కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య, సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి అన్నారు.గురువారం మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం పాటు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సంధర్భంగా గత పదేళ్ళలో జరిగిన అభివృద్ధి కంటే మేలు అని ప్రజలలో నమ్మకం కలిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళల ఉచిత బస్సు, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ల రుణమాఫీ 200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వరి ధాన్యం కొనుగోలు చేసి 500రూపాయల బోనస్ ఇవ్వడంతో పాటు నియోజకవర్గంలో నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బీటీ రోడ్లు,సీసీ రోడ్లు ప్రభుత్వ భవనాలకు దాదాపు 250కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిన ఘనత ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి దక్కింది అని తెలిపారు.అనంతరం అనిరుద్ రెడ్డి తన సొంత డబ్బులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 6వేలకు బూట్లను పంపిణీ చేశారు.

రెండో ఏఎన్ఎంల అదనపు పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలి

నవతెలంగాణ -మహబూబ్ నగర్



గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ సవరించి రెండో ఏఎన్ఎంలో పోస్టులు పెంచి మళ్ళీ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ డిమాండ్ చేశారు.సెకండ్ ఏఎన్ఎం పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 2న కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ఆందోళన కార్యక్రమ నోటీసును గురువారం డిఎంహెచ్ ఓకార్యాలయ డీపీఎంవో శ్రీనివాస్ కి సెకండ్ ఏఎన్ఎం ఉద్యోగులు అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ: రాష్ట్రం రెండో ఏఎన్ఎంలు ఉద్యోగ భద్రత లేక నిలువునా శ్రమ దోపిడికి గురవుతున్నారని వీరికి గత ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం 1931 పోస్టులతో 2023 సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం మానవత దృక్పథంతో పోస్టులను పెంచి డిసెంబర్ 2 నుంచి 28 వరకు ప్రిపరేషన్ హాలిడేస్ మంజూరు చేయాలని కోరారు.డిసెంబర్ 2న జరిగే కమిషనర్ కార్యాలయ ముట్టడికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం ఏఐటీయూసీ యూనియన్ జిల్లా నాయకురాలు గిరిజా రెడ్డి ,జయమ్మ వెంకటేశ్వరమ్మ ,అరుణ, హేమలత ,సుజాత ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వలస జిల్లాకు వలసలు రావాలి

- లాభదాయక వ్యవసాయంపై అవగాహన కలిగించాలి.
- సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి
- రైతు పండుగ ద్వారా కొత్త పంటలు,
- యాంత్రీకీకరణ పై రైతులకు అవగాహన: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- ఆయిల్ పామ్ తోటలు పెంచండి, భరోసాగా ప్రభుత్వం ఉంటుంది.





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి /మహబూబ్‌నగర్

వలస జిల్లాకు వలసలు రావాలని,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మహబూ బ్‌నగర్ జిల్లా, అమిస్తాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కష్టారావులతో కలిసి ప్రారంభించారు.ఈ రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాల ప్రదర్శన పై 117 స్టాళ్లు, ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం తోపాటు, సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెలకువలను అందించడానికి మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయం సదస్సు ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి లాంటి మేధావులు రైతులకు లాభసాటి వ్యవ సాయం ఏ విధంగా చేయాలో ఈ సదస్సులో అవగాహన కల్పిస్తారన్నారు. చింతల వెంకట్ రెడ్డి గురించి ఆయన మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం చేస్తూ ఏ పంట వేసినా అత్యధిక దిగుబడి తీయడంలో చింతల వెంకట్ రెడ్డి ఆదర్శంగా ఉంటారని కొనియాడారు. పాలమూరు జిల్లా నల్లమల ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. ఈ జిల్లాను వలసల జిల్లా కాకుండా వలసలు వచ్చే జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే 4 సంవత్సరాల్లో ప్రభుత్వం రూపొందిస్తున్న అన్ని అభివద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తా మన్నారు.

ముందుగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్,రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి ,జిల్లా ఎస్పీజానకి, డీసీసీ బ్యాంకు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి , షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

సమైక్య రాష్ట్రంలోనే తెలంగాణకు అన్యాయం



సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 70 వేల కోట్లు కంటే తక్కువ రుణభారం ఉండేదని,గడచిన పది సంవత్సరాల కాలంలో ఏకంగా 8 లక్షల కోట్లు అప్పు చేసి ప్రభుత్వం అప్పజెప్పిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు గడచిన పది నెలల్లో సుమారు 60000 కోట్లు వడ్డీ కిందనే చెల్లించడం జరిగిందన్నారు. ఇలాంటి క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో సైతం ప్రభుత్వం వచ్చాక రైతు రుణ మాఫీ చేసిందని తెలిపారు.ఇటీవల 18 వేల కోట్లతో రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఒకేసారి మాఫీ చేయడం జరిగిందన్నారు.

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కష్టారావు

రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యవసాయంపై మమకారం ఉంది

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ అధ్యక్షుడు కోదండ రెడ్డి



సంక్రాంతి పండుగకు ఇంకా నెలన్నర రోజుల ముందే మహబూ బ్‌నగర్ జిల్లాలో రైతును రాజు చేయడానికి వ్యవసాయ పండుగ జరుపు కోవడం జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక రైతును అన్నదాత అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రికి వ్యవసాయంపై మమకారం ఉంది.

మార్కెట్లో సన్న రకానికి 3000 ధర పలుకుతుంది



రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందన్నారు. మార్కెట్లో సన్న రకానికి 3000 ధర పలుకుతుందని తెలిపారు. కొత్త ఆవిష్కరణలతో రైతులకు అవగాహన కల్పించి రైతును రాజు చేయాలని ప్రభుత్వం రైతు సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

యెన్నం శ్రీనివాసరెడ్డి , మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే

ఇంత గొప్ప రైతు సదస్సును ఇప్పటి వరకు తాను చూడలేదు



117 స్టాళ్ళతో ఏర్పాటుచేసిన ఇంత గొప్ప రైతు సదస్సు ను ఇప్పటి వరకు తాను చూడలేదని అన్నారు. 2003-2004 ప్రాంతంలో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారన్నారు.తర్వాత వచ్చిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం సాహసోపేత నిర్ణయం తీసుకుంటూ వాటిని సాకారం చేసుకుంటూ ముదుకు పోతుందన్నారు. మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన రైతు పండుగలాగ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ

మూడు రోజులపాటు రైతులకు పండుగ



నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు రైతులకు సేంద్రియ, ఆధునిక వ్యవ సాయంపై ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యే యంగా ఈ సంవత్సర కాలంలో 52 వేలకోట్లు రైతులకు వివిధ పథకాల కింద ఖర్చు చేయడం జరిగిందన్నారు. 30న ముఖ్యమంత్రి విచ్చేసి రైతులకు సంతోష కరమైన ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

2004 కంటే ముందు పాలమూరు పరిస్థితులు దుర్భరం



2004 కంటే ముందు పాలమూరు జిల్లాలో పరిస్థితులు చాలా దుర్భరంగా ఉండేదన్నారు. 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలమూరు జిల్లాలో బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల సాగర్ వంటి నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తిచేయడం వల్ల జిల్లాలో సాగునీరు వచ్చిందన్నారు. దానిని కొనసాగించి ఇప్పుడు ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు, పాలమూరు రంగారెడ్డి ఫేజ్- 2 ప్రారంభించి, కాల్వలు అన్ని పూర్తి చేస్తే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జూరాల ప్రాజెక్టు పూడిక తో నిండిపోయిందని దానివల్ల ప్రస్తుతం 6 నుంచి 7 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం త్వరలోనే జూరాలలో పూడిక తీసే కార్యక్రమం చేపడు తుందన్నారు. దానివల్ల16 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవచ్చన్నారు.

డాక్టర్ జి. చిన్నారెడ్డి , రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు

సమాజంలో పౌరులందరికీ సమాన హక్కులు ఉండాలి



మహబూబ్ నగర్‌లో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమాజంలో పౌరులందరికీ సమాన హక్కులు ఉండాలని, మనిషి సాటి మనుషులను ముట్టుకోకుండా ఉండే దురాచారం రూపు మాపాలని, గ్రామ వీధుల్లో తిరగడానికి అనుమతి కోసం అనేక విధాలుగా పోరాటాలు చేశారని ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాత విద్యాశాఖ కార్యాలయం దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే చేసిన సేవలను సమాజంలో నెలకొన్న అస మానతలు తొలగించడానికి విద్యకు దూరమైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందిం చాలని లక్ష్యంతో తన భార్యకు సైతం విద్య నేర్పి విద్యాసంస్థలు నిర్మించి బోధించారని తెలిపారు. కార్యక్రమంలో అక్కాపోగు అడమ్స్ ,గోపాలకృష్ణ, పులిజాల రవి కిరణ్,రియాజ్, అశోక్ కుమార్, బుర్ర సురేష్, వడ్లరాకేశ్, వడ్డే రాజు, జహంగీర్, శేఖర్, జాన్ సామిల్ ,కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

జడ్చర్ల: సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు పరితపించిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్, ,కేవీపీఎస్ జడ్చర్ల మండల కార్యదర్శి పి.నాగరాజు తెలిపారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. కార్యక మంలో కేవీపీఎస్ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి,లక్ష్మణ్,శ్రీశైలం,రాజేశ్వరిశ్యామలమ్మ అంజిలమ్మ ఉన్నారు.


జడ్చర్ల: మహాత్మ జ్యోతిబాపూలే 134వ. వర్ధంతిని బూర్గు పల్లి,జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యావనరులకేంద్రం ఆవరణలో పూలే విగ్రహానికి బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఏం మాణిక్యరాజా అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జ్యోతి రా పూలే చిత్రపటానికి, రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుకార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, రాజు,నందు, భాస్కర్,సురేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..

రాష్ట్ర స్థాయి చెకుముఖీ పోటీలలో మౌంట్ బాసిల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముఖీ పోటీలో రూరల్ అర్బన్ మండలాల నుంచి రాష్ట్ర స్థాయి స్థాయి ఎంపిక కోసం చెకుముఖీ సైన్స్ పోటీలు నిర్వహించారు. 2024 ఏడాదికి గాను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మహబూబ్‌నగర్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీలలో 41 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా మౌంట్‌బాసిల్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సీ. శ్రీచైత్రిక 8వ తరగతి, జీ పరిమళ 9వ తరగతి, ఎస్ సాయి శ్రీచరణ్, 10 వ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముఖీ పోటీలకు మహబూబ్‌నగర్ నుంచి ఎంపికైయ్యారు. వీరిని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఎఎంఓ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల చైర్మెన్ చంద్రకళ వెంకటయ్య డైరెక్టర్ శిరీష ప్రవీణ్, పూజిత మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సోమశేఖర్, పాఠశాల అధ్యాపకులు విద్యార్థులను అభినం దించారు. అదిలాబాద్‌లో డిసెంబర్ 14 నుండి 16 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో సైతం విజయం సాదించాలని వారు అకాంక్షించారు. ముఖ్యంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగే ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో నెల ప్రతిబా పాటవాలు వెలికి తీయవచ్చని పోటీతత్వం ఏర్పడి విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. సమాజం కోసం సైన్స్ వల్ల ఉపయోగాలు తెలుసుకొని నూతన పరిశోధనలు,ప్రయోగాల ద్వారా దేశానికి మరింత శక్తి విద్యార్థుల ద్వారా కలగాలని వారు మనస్ఫూర్తిగా కోరారు.

చిల్లర రాజకీయాలు కాదు అభివృద్ధే మా నినాదం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



చిల్లర రాజకీయాలు కాదు అభివృద్ధే మా నినాదం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టు గడ్డ ప్రాంతంలోని బాల సదన్ లో 1 కోటి 35 లక్షల రూపాయలతో చిల్డ్రన్స్ హోం అధునాతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అరకొర వసతులతో నడుస్తున్న ఈ బాల సదన్ ను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అధునాతన భవన నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగింది అని ఆయన చెప్పారు. ఈ భవనాన్ని సంవత్సరం లోపు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసుకుని అందుబాటులోకి తెస్తామని అనంతరం ఈ బాలసదన్ లో 5 సంవత్సరాల లోపు బాలబాలికలకు ప్లే స్కూల్ మాదిరిగా ఉండేటట్లు అందుబాటులో తెస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఇలాంటి సంస్థల్లో ఉండాల్సిన వసతులు గురించి పట్టించు కోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శి ంచారు. రానున్న రెండు సంవత్సరాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలు సొంత భవనాలు నిర్మించుకుని సొంత భవనాల్లో కొనసాగే విధంగా చర్యలు తీసు కుంటామన్నారు. ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో అక్కడ సరిదిద్దుకొని మంచి పరిపాలన అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో. కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి జరీనా బేగం , సిడిపిఓ శైలశ్రీ, పాల్గొన్నారు.

నవాబుపేట కేజీబీవీ ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి సస్పెన్షన్

నవాబ్‌పేట : నవాబుపేట కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న కిషన్ గూడ గ్రామానికి చెందిన కుమారి జల్సా పూరీలు చేస్తుండగా వేడి నూనె పడి కాలికి, చేతుకు గాయం అయిన సంఘటన గురించి నవతెలంగాణ పత్రిక బుధవారం ప్రచురించిన వార్తకు అనూహ్య స్పందన లభించింది. వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వెంటనే నవాబుపేట తహసీల్దార్ శ్రీనివాసులును విచారణకు ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ శ్రీనివాసులు సంఘటనపై సమగ్ర విచారణ జరిపి కేజీబీవీ ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి నిర్లక్ష్యం పై కలెక్టర్ కు నివేదిక సమర్పించారు.తహసీల్దార్ నివేదిక ననుసరించి కుమారి జల్సా అనే విద్యార్థిని పూరిలు చేస్తూ వేడి నూనెలో పడి చేతులకు గాయం జరగటానికి ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి కారణంగా భావిస్తూ సీసీఎ 1991 నిబంధనల ప్రకారం ఆమెను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాత్రికి రాత్రే ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెన్షన్ కాలంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం చెల్లించాలని, విచారణ పూర్తి అయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి ఎక్కడికి వెళ్లరాదని కలెక్టర్ తన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

నేడు జామీయ మజీద్ లో ధార్మిక సభ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

హైదరాబాద్ లోని ప్రసిద్ధ యూని వర్సిటీ జామీయ నిజామియా ఫౌండర్ హజ్రత్ మహ్మద్ అన్వారుల్లా ఫారూఖీ రహమతుల్లా అలై 110వ ఉర్సు వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని జామీయ మజీద్ లో నేడు (శుక్రవారం) రాత్రి 6 గంటలకు ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు పలువురు మతపెద్దలు అన్నారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ లో ధార్మిక సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్వారుల్లా ఫారూఖీ జామియ నిజామియాను ఏర్పాటు చేసి లక్షలాది మందికి ధార్మిక విద్యను అందించినట్లు తెలిపారు.ఈసభలో జామీయ నిజామియా ప్రొఫెసర్లు మౌలానా సయ్యద్ సఫీర్ అహ్మద్, డాక్టర్ ముఫ్తి జియావుద్దీన్ ధార్మిక సందేశాలు ఇస్తారని, హైదరాబాద్ లోని మక్కా మజీద్ ఇమామ్ మౌలానా హాఫిజ్ మహ్మద్ రిజ్వాన్ పాల్గొని పవిత్ర ఖురాన్‌ను పఠిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మతపెద్దలు జామీయ మజీద్ ఇమామ్ మహ్మద్ ఇస్మాయిల్, మౌలానా ఖాజా ఫైజోద్దీన్, మౌలానా మొహసిన్ పాష ఖాద్రీ, మౌలానా మునీరుద్దీన్, ఇలియాజ్, ఇంతియాజుర్ రహెమాన్, వారిస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా జిల్లా స్థాయి 'చెకుముకి' టాలెంట్ టెస్ట్...

మహబూబ్ నగర్ : విద్యార్థులు శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకుని, అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పురోగమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. మహబూబ్ నగర్ లోని భారత్ స్కౌట్స్ – గైడ్స్ సమావేశ మందిరంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సమాజంలో విజ్ఞానాన్ని ఉపయోగించుకుని అజ్ఞానాన్ని ప్రచారం చేసే ధోరణి ప్రస్తుతం అధికమైందని, పాలమూరు యూనివర్సిటీ జంతు శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గురుస్వామి సూచించారు.ఏఎంఓ డి.శ్రీనివాస్‌ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ ఇప్పటూరు , ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్చర్ల మండలం చెందిన జడ్పిహెచ్ఎస్ బాదేపల్లి(బాలురు), రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఎం జె పి గర్ల్స్ భూత్పూర్, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్చర్ల మండలానికి చెందిన మౌంట్ బేసిల్ హై స్కూల్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వీరిని డీఈవో ఇతర అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ గౌరవ అధ్యక్షులు ఆర్.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి,ఉపాధ్యక్షులు అశోక్‌గౌడ్, కార్యదర్శులు వేణుగోపాల్‌వర్మ, శ్యాంసుందర్, సతీష్ కుమార్, ప్రమోద్ కుమార్, పిల్లలమర్రి సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శంషీర్, వివిధ పాఠశాలలకు చెందిన గైడ్ టీచర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికి తీసేందుకే చెకుముకి పోటీలు

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ-వనపర్తి

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్టు దోహదపడుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి సంబరాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెకుముకి పోటీల ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో జన విజ్ఞాన వేదిక ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సభ్యులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన రైతులు

నవతెలంగాణ-పెబ్బేరు



మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రైతు సదస్సుకు పెబ్బేరు మండల రైతులు గురువారం తరలి వెళ్లారు. మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి జెండా ఊపి ప్రత్యేక బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు రైతు సదస్సుకు వెళ్లేందుకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

• ఎస్పీ రావుల గిరిధర్



సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, కొత్తకోట సిఐ రాంబాబు ఆధ్వర్యంలో ఆటో, తుఫాన్, లారీ, ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ సదస్సులో వైద్యులు యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ శిక్షణ, సీపీఆర్ ఏవిధంగా చేయాలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమేనన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మద్యం సేవిస్తే ఆటో లేదా ఏదైనా ట్రాన్స్‌పోర్టు వాహనంలో వెళ్లాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ద్వారా మాత్రమే కాకుండా అవగాహనా కార్యక్రమాల ద్వారా కూడా ట్రాఫిక్ ప్రమా దాలను నివారించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఇంటరైస్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ దీప మాదియా, సిఐ రాంబాబు, ఎస్సైలు, మంజునాథ్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రామకృష్ణ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్, ఫ్రూట్ ఆఫీసర్ తేజరూప్‌సింగ్ ఉద్యోగులు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు వడ్డించాలి

• జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి



నవతెలంగాణ-వనపర్తి

వసతి గృహాల్లో ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు ఇతర సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలన్నారు. ఆహార నాణ్యత బాధ్యతా వసతి గృహ సంక్షేమ అధికారులదే అని తేడా వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయన వెంట వసతి గృహ సంక్షేమ అధికారులు ఎం.జీవిత, ఏస్.రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి



నవతెలంగాణ- వనపర్తి

మదనపూర్ గురుకుల పాఠశాల విద్యార్థి ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, జివిఎస్, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని సమగ్రమైన విచారణ జరిపించి మృతికి కారకులైన అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.పవన్ కుమార్, జీవీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ నాయక్, పిడిఎస్‌యు నాయకులు గణేష్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు పరుశురాం, బిజివిఎస్ నాయకులు శివ నాయక్, బిఎస్ఎఫ్ నాయకులు రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మొగిలి, కుమార్, నీలోత్పల్, పిడిఎస్ యు నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

• బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్ గౌడ్

నవతెలంగాణ - మదనాపురం



మదనాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసు కోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ప్రిన్సిపాల్ , విద్యార్థులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందన్నారు. ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మె ల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయ డానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్వేష రాజకీయాలను వ్యతిరేకించండి

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ.సాగర్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ.సాగర్

నవతెలంగాణ-ఆత్మకూర్

విభజన, విద్వేష రాజకీయాలను వ్యతిరేకించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టీ.సాగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల జనరల్ బాడీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తోంన్నారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావడం కోసం ఎన్ఆర్సీ, సీఏపీ వంటి అంశాలు ముందుకు తెస్తూ ప్రజల మధ్య విభేధాలు పెంచి దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నదని విమర్శించారు. బీజేపీ ఉన్మాద రాజకీయాలు అర్థం చేసుకుని ఆపార్టీని ఓడించాలన్నారు. చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ పదవులకు సైతం విలువలు ఇవ్వకుండా విభజన రాజకీయాలు సృష్టిస్తున్న బీజేపీని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రధాన ప్రతి పక్షం బీఆర్ఎస్ నాయకులు సైతం హామీల అమలుపై ప్రశ్నించకుండా వ్యక్తిగత దూషణలు, తిట్ల పురాణం అందుకుంటున్నారన్నారు. దీని వల్ల కీలకమైన ప్రజా సమస్యలు పక్కకు వెళుతున్నాయని విమర్శించారు. వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగవంతం చేయకపోవడం వల్ల రైతన్నలు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తు న్నారన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం, పత్తి తడిస్తే మళ్లీ అధికార యంత్రాంగం తేమ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తారన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి రైతులకు సాగు నీరు అం దించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకటరాములు, మండల కార్యదర్శి గోపి, మండల నాయకులు వెంకటేష్, రమేష్, అజయ్, అనంతమ్మ రాఘవేంద్ర, శ్రీను, రవిశంకర్, రవి నాయక్, కరుణాకర్, చంటి, పార్టీ సీనియర్ నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార నాణ్యతపై ముమ్మర తనిఖీలు చేపట్టాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్స్ సహా బయట హోటల్స్‌లో ఆహారంలో నాణ్యత ప్రమానాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంలో ముమ్మర తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఆహార భద్రత కమిటీ సభ్యులును ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఆహార భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రతివారం జిల్లాలో 4-5 ఇన్స్పెక్షన్స్ (తనిఖీలు) చేయాలని సూచించారు. ఎక్కడైనా ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో స్టోర్ చేసిన ఆహార పదార్థాల నాణ్యత, ఎక్స్పైరీ డేట్ తనిఖీ చేయాలని, బియ్యం నాణ్యతగా లేకుంటే వెంటనే ఆహార భద్రత కమిటీ చైర్మ న్, అదనపు కలెక్టర్ దృష్టికి తేవాలన్నారు. కేవలం కాలేజీలు, స్కూల్స్ మాత్రమే కాకుండా హోటల్లోనూ ఆహార నాణ్యతను చెక్ చేయాలన్నారు.



ఆహారభద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రెండు రోజుల్లో పేమెంట్లు పూర్తి చేయాలి

కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి పీపీసీలలో వరి ధాన్యం కొనుగోళ్ల పేమెంట్ల విషయంపై అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి టాబు ఎంట్రీలు, పేమెంట్లు 90 శాతం పూర్తికావాలని ఆదేశించారు. ఏపీఎంలను పీపీసీలకు పంపి ఈ ప్రక్రియ వేగవంతమయ్యేలా సూచించాలని డీఆర్‌డీఓను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో పేమెంట్లు ఆగొద్దన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 46,722 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయగా 25,543 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూ.59.26 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మిగతా పేమెంట్లు రెండు రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సర్వే డేటా ఎంట్రీ వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియ నాణ్యత, వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే ఫారాలు సూపర్వైజర్ల పర్యవేక్షణతోనే బయటికి వెళ్లాలన్నారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ ను పూర్తి చేయాల న్నారు. ప్రతి ఆపరేటర్ రోజుకు 25 ఫారాలు తప్పని సరిగా ఎంట్రీ చేయాలని సూచించారు. ఫారమ్స్‌ను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి ఇల్లు కవర్ కావాలని, ఒక్క ఇల్లు కూడా సర్వే కాకుండా మిగిలిపోకూడదని ఆదేశించారు. ఆయా సమావేశాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, డీఆర్‌డీఓ ఉమాదేవి, డీసీఓ ప్రసాదరావు, సివిల్ సప్లై అధికారి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూస్తాం

• ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ



పైప్‌లైన్ లీకేజీని పరిశీలిస్తున్న ఎస్ఈ వెంకటరమణ

నవతెలంగాణ-వీపనగండ్ల

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసు కుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ అన్నారు. మం డల కేంద్రంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొ న్నద ని గ్రామస్తులు అధికారుల దృష్టికి తేగా గురువారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైప్‌లైన్ లీకేజీ అయినచోట మరమ్మతులు చేపట్టి, నీటి సరఫరా సరిగా కానీ కాలనీలకు అదనంగా పైప్ లైన్ వేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సిబ్బందికి సూచిం చారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ విశ్వనాథ్, వాటర్‌మెన్ శివరాజ్ ఉన్నారు.

వచ్చే నెల 10న మార్కెట్ దుకాణాల వేలం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరులోని వ్యవసాయ మార్కెట్‌యాడ్‌లోని ర్మించిన దుకాణాల సముదాయానికి డిసెంబర్ 10న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సెక్రటరీ అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు దరఖాస్తు ఫారం రూ.2వేలు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 20వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. అసక్తిగలవారు డిసెంబర్ 7వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు తనతో పాటు మార్కెట్ చైర్పర్సన్ ప్రమోదనిరెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డిని సంప్రదించాలన్నారు.

గొప్ప మానవతావాది మహాత్మ జ్యోతిబాపూలే

• ఎమ్మెల్యే మేఘా రెడ్డి



పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-వనపర్తి

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఆయన పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ త్రైలం శంకర్ ప్రసాద్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత, మాజీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య కౌన్సిలర్లు, మాజీ ఎంపీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...



నివాళి అర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

వనపర్తి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ మాట్లాడుతూ మహాత్మా పూలే తన జీవితాంతం బడుగు బలహీనర్గాల హక్కుల కోసం పోరాడారన్నారు. ఆయన ఆశయ సాధనకు మరింత పట్టుదలగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంధం గట్టన్న, నాయకులు మధు, విశ్వం, శ్రీమాన్, లక్ష్మణ్ కుమార్, కిషన్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



వీపనగండ్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు

వీపనగండ్ల: మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎత్తం కృష్ణయ్య యాదవ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పాము రాజశేఖర్, వల్లభాపురం సాయిరాం, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గడ్డల రాముడు, నాయకులు రవి వర్మ సహదేవుడు, స్వాములు, అశోక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు భూమిపూజ

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో జములమ్మసుంకులమ్మ ఆలయాల నిర్మాణం కోసం గురువారం గ్రామ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుప్పల్లి గ్రామంతో పాటు కొన్నూర్, నర్సింగపురం, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాల ప్రజలకు జములమ్మ, సుంకు లమ్మ ఇలవేల్పులన్నారు. కార్యక్రమంలో అక్కల మహదేవన్ గౌడ్, చక్రవర్ధన్ రెడ్డి, రాములు, డీలర్ లక్ష్మయ్య, రాములు, సత్యనారాయణ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, చింతకుంట శేఖర్, అనంత రాములు, మండ్ల మణివర్ధన్, రాందాస్, ఖాజాబా యి, అంజనేయులు, గిరి, యోగేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కల్వరాల విద్యార్థులు

నవతెలంగాణ -వీపనగండ్ల

వనపర్తిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన చెకుముకి సైన్స్ జిల్లా స్థాయి పోటీల్లో మండల పరిధిలోని కల్వరాల జడ్పీహెచ్ఎస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అభినవ్, శరత్ శరత్ యాదవ్ , యశ్వంత్ జిల్లా మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు. ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ పుట్టపాగ మహేష్ బహుమతులు అందజేశారు. వీరు ఆదిలాబాద్‌లో డిసెంబర్ 14, 15,16 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రాజవర్ధనచారి ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, బలరాముడు, బక్కన్న, జితేందర్ గౌడ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి దేవని ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే మాస్టర్ విజయ్‌కు సన్మానం

నవతెలంగాణ -పెబ్బేరు

ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కరాటే మాస్టర్ నలవాల విజయ్‌ని గురువారం టీడీపీ నాయకులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోల్డ్ బాలస్వామి, సీతార వెంకటేశ్వర్లు, వాకిట బాలరాజు, తిరుమలేష్, జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మన ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉండడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, రైతుకు మేలు జరిగే కార్యక్రమాలు చేపడుతూ రైతుల పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నందున రైతు పండుగ పేరుతో భూత్పూర్ సమీపంలో ఉన్న అమిస్తాపూర్ వద్ద 3 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 150కి పైగా వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. అధికారం పోయిందని బాధలో బీఆర్ఎస్ నాయకులు సీఎం పై అవాకులు చేవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. రైతు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉండడం వారు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి అన్ని వ్యవస్థలను గాలికి వదిలేసిన నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై దిక్కుమాలిన విమర్శలు చేస్తున్నారన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు సైతం నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామన్నారు. రైతు పండుగలో రైతులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా వెనుకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు పద్ధతి మార్చుకొని అభివృద్ధి కోసం సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రం నిర్మాణం కోసం భూమిపూజ



నవతెలంగాణ-వంగూరు

మండల పరిధిలోని మిట్ట సదగోడు, ఉల్లంపల్లి గ్రామాలలో అంగన్వాడీ కేంద్ర నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 లక్షల వ్యాయంతో అంగన్వాడీ కేంద్రాలు రెండు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్ ఎవరైనా సరే మూడు నెలల సమయంలో నిర్మాణం పూర్తి కావాలని సూచించారు. ఉల్లంపల్లి నుంచి వంగూరు వరకు బీటీ రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని, పెద్ద ఎత్తున వాల్మీకి విగ్రహాన్ని కూడా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్‌లో జరగబోయే విజయోత్సవ సభకు రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగా రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, శంకర్ యాదవ్, మనోహర్, పాండు, రాజశేఖర్ రెడ్డి, సలేశ్వరం బక్కయ్య, చంద్రమౌళి, తిరుపతయ్య, తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయత్ రాజ్ మణిపాల్ నాయక్, అంగన్వాడీ సీడీపీఓ, ఆయా శాఖల అధికారులున్నారు.

'దీక్ష దివాస్‌ను విజయవంతం చేద్దాం'

నవతెలంగాణ-ఉప్పునుంతల

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు కొత్త రవీందర్రావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన కారంగి బాలకిష్టమ్మ, లక్ష్మయ్య ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్నం ప్రభాకర్ రెడ్డి వారి కుమారుడు శివకుమార్, సంధ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత..

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికప్పల మంగమ్మ పేరిట మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఆంజనేయులు, అనిల్ కుమార్, కొండల్, శ్రీను నాయక్, తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్ యాక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలి : మండల అధ్యక్షుడు కృష్ణయ్య

నవతెలంగాణ-అచ్చంపేట

వృద్ధులను వేధిస్తే ఎంతటి వారనైనా కఠినంగా శిక్షించాలని సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య గురువారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా చెరుకువాడలో జరిగిన ఘటన చాలా దుర్మార్గమైన ఘటన రెవెన్యూ అధికారులు సీనియర్ సిటిజన్ యాక్ట్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వృద్ధురాలు రాజవ్వను స్మశాన వాటికలో వదిలిపెట్టిన వారి కుటుంబ సభ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృద్ధురాలు రాజవ్వను చిత్రహింసలకు గురి చేసిన వారి పట్ల సంక్షేమ జిల్లా అధికారి విచారణ చేసి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధుల పట్ల జరుగుతున్న ఇలాంటి సంఘటనలు పునరావితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

'గురుకులాల పేరుతో మోసాలకు పాల్పడలేదా'

నవతెలంగాణ-వంగూరు

బడుగు బలహీన వర్గాల పేరుతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలో కపట రాజకీయం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పాండు అన్నారు.

గురువారం మండల పరిధిలోని మిట్టసదగోడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం బీఎస్పీ పార్టీలో చేరి స్వార్థం కోసం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ వదిలిన బాణంలా పనిచేస్తున్నాడని విమర్శించారు. గురుకులాల పేరుతో ఎన్నో మోసాలకు పాల్పడలేదా అన్నారు. కొండారెడ్డిపల్లి సంఘటన ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు ఏమాత్రం సంబం ధం లేని విషయాన్ని అంటగట్టి మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా స్వార్థ రాజకీయాన్ని వదిలిపెట్టి బడుగు బలహీన వర్గాల ప్రజల గురించి ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బాలస్వామి శేఖర్ లక్ష్మయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి'



నవతెలంగాణ-ఊరుకొండ

విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యా బోధన కూడా సక్రమంగా బోధించాలని తహసిల్దార్ రామ్ కోటి అన్నారు. గురువారం ఊరుకొండ కస్తూర్బా పాఠశాలను తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో వసతులు సక్రమంగా ఉండేలా ఉండాలని, విద్యార్థులకు అందించే భోజనం పరిశుభ్రంగా, నాణ్యతగా ఉండాలని సూచించారు. విద్యార్థుల కోసం చేసిన వంటకాలను పరిశీలించారు. వసతి గృహ వసతులు, విద్యా బోధన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యాబోధన తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ శైలజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గోరిట పాఠశాలలో విద్యార్థులకు వాంతులు

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల పరిధిలోని గోరిట ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం అనంతరం కొద్దిసేపటి తర్వాత విద్యార్థులు వాంతులు చేసుకున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం 12:15గంటలకు విద్యార్థులకు ప్రతి రోజులాగే భోజనం పెట్టగా దాదాపు మూడున్నర తర్వాత కొందరు విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వారికి సపర చర్యలు చేయడంతో వారు కోలుకున్నారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు అశోక్‌ని వివరణ కోరగా మధ్యాహ్నం భోజనంలో టమాటా రైస్‌తో పాటు గుడ్డు పెట్టామని అది కొందరికి పడక పడక నలుగురు విద్యార్థులకు వాంతులు అయ్యాయని, డైజేషన్ సమస్య అని, అయితే త్వరగా వారు కోలుకున్నారని తెలిపారు. పాఠశాలలో 97మంది విద్యార్థులు ఉన్నారని అందరూ సురక్షితంగా ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ సత్యనారాయణ శెట్టి పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

హోరా హోరీగా ఆలయ టెండర్లు

- సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం
- రూ.43.51 లక్షలు పలికిన టెండర్లు



నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన ఆలయ టెండర్లు హోరా హోరీగా సాగాయి. 2025 సంవత్సరానికి సంబంధించిన టెండర్లు ఇంత, వరకు ఆలయంలో ఎన్నడు జరగని విధంగా సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంలో కొబ్బరికాయల విక్రయ అటెండర్‌ను రూ.14 లక్షలు 80వేల వేలం పాట పాడి శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు. లడ్డు, పులిహోర విక్రయ టెండర్‌ను లింగంపేట యాదయ్య రూ.18 లక్షల 60 వేలకు సొంతం చేసుకున్నారు. పూజా సామాగ్రి విక్రయ టెండర్‌ను కొండ యాదగిరి రూ.10 లక్షల 11వేలకు వేలంపాట పాడి దక్కించుకున్నారు. ఈ మూడు టెండర్లతో ఆలయానికి రూ.43 లక్షల 51వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లు కవిత, వీణాదరి, ఆలయ సిబ్బంది మారుతి రావు, వరలక్ష్మి, రంగనాథ్, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

చదువుల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- బీసీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తెలకపల్లి

విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్లను,





వంట వండే పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని, చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. గురుకులానికి వచ్చే బియ్యాన్ని ముందుగానే పరిశీలించి నాణ్యతగా ఉంటేనే తీసుకోవాలని, బియ్యంలో పురుగులు, రాళ్లు ఉంటే వెంటనే తిరిగి పంపించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ తోపాటు తహసిల్దార్ జాకీర్ అలీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ డేటా నమోదులో పొరపాట్లకు తావివ్వకండి : కలెక్టర్



సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కుల గణన, సమగ్ర సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500 సర్వే పత్రాలను ఆన్‌లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలన్నారు. సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో, తహసీల్దార్‌లకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో చాలా జాగ్రతగా బాక్స్‌లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు. కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి


నాగర్‌కర్నూల్‌లో..


కల్వకుర్తిలో..


బిజినపల్లిలో..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం కేవీపీఎస్, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్, సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు శివరాం, నాయకులు మల్లేష్, మహేష్, కేవీపీఎస్ నాయకులు లక్ష్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి కల్వకుర్తిలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, బొల్లె జగన్, కల్వకుర్తి మండల కార్యదర్శి కురుమయ్య, కాంగ్రెస్ యువజన సంఘ శేఖర్,రైతు సంఘం నాయకులు కిషోర్, నాయకులు చంద్రయ్య, డేవిడ్, పురుషోత్తం, బాలకృష్ణ, నరసింహ, జిలకర రామదాసు, పులిజాల కిరణ్, చెన్నకేశవులు, మహేష్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహాదారులు ఏపీ మల్లయ్య, కానుకల జంగయ్య, కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు రామేచారి, గంగాధర్ చారి, శ్రీనివాస్, కౌన్సిలర్ గోరటి శ్రీను, కాయితి విజయ్‌కుమార్ రెడ్డి, విజయ్‌గౌడు, మల్లేష్ ఉన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ జనంపల్లి శ్రీరాములు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, స్వామి, అబ్బాసల్లి, వెంకటయ్య, కాళ్ళ రాజు, మల్లేష్, ఉషణయ్య, ఎల్లయ్య, జోగు శేఖర్, చెన్నయ్య, టైగర్ నరసింహ తదితరులు ఉన్నారు.

వంగూరు : మండలం పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో జ్యోతిరావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండలంలోని జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే వర్ధంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బోరెల్లి రాజు, ప్రకాష్, నాగేశ్వరరావు, కురుమయ్య, రాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్, మంజునాథ్, చరణ్, భాష తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలో మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట నాయకులు రంగినేని అభిలాష్ రావు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల మత్స్యకారుల సంఘం, బీసీ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ బి.సత్యం, తీప్ప తిరుపతయ్య, సైదులు, అవ్వ గారి లక్ష్మయ్య, బుల్లెద్దుల శ్రీనివాసులు, ఎంగిలివిండో డైరెక్టర్ దండు చంద్రయ్య, చిందు వెంకటస్వామి, గడ్డి కోపుల సింగోటి, ముష్టిపల్లి వెంకటయ్య, బొల్లె విష్ణు, ఈగదిండ్ల మల్లేష్ పాల్గొన్నారు.


తిమ్మాజిపేటలో..


వంగూరులో..


కొల్లాపూర్‌లో..


పెంట్లవెల్లిలో..

స్పందించిన మండల వైద్యాధికారి స్వప్న

నవతెలంగాణ స్పందన



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని వెల్టూరు పల్లె దావఖానా వైద్య సిబ్బంది విధుల నిర్లక్ష్యంపై ఈ నెల 23న నవతెలంగాణ సందర్శించి 'తీరు మారలే.. పల్లె దావఖానకు జ్వరం' అనే కథనాన్ని శీర్షికలో ప్రచురించింది. స్పందించిన మండల వైద్య అధికారిని స్వప్న పల్లె దావఖానను గురువారం సందర్శించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు అందుబాటులో ఉండి వృత్తిపరమైన లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పల్లె దవఖానలో సూపర్వైజర్ ప్రభావతి, ఎంఎల్‌పి హెచ్‌పీ నవ్య, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు ఉన్నారు.

పెండింగ్ పనులను పరిశీలించిన ఈఈ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్డింగులను, హాస్టళ్లను పంచాయతీరాజ్ ఈఈ మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం పంచాయతీరాజ్ ఈఈ, కాంగ్రెస్ నాయకులతో కలిసి కోడేరు మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ బిల్డింగ్‌లు, గ్రామపంచాయతీ బిల్డింగ్, మహిళా సమాఖ్య భవనం పరిశీలించారు. ఈ పనులకు త్వరలోనే పని ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, కొత్త రామ్మోహన్ రావు సూచన మేరకు డార్మెటరీ బిల్డింగులు మంజూరు చేశారు. ఆ పనులకు స్థల పరిశీలన చేశారు. ఈ పనులను కూడా అతి త్వరలో ప్రారంభించి హాస్టల్ విద్యార్థులకు వసతి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం(బాబు), జగదీశ్వరరావు, పోడేండ్ల సురేష్ యాదవ్, మిద్దె రామకృష్ణయ్య, ఆదిరాజు, చామంతి రాజు, పెద్ద బాలఫీరు, ధర్మయ్య ఉన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం ఇచ్చారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆయనను కలిశారు. డబల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల పోరాట సంఘం ఆధ్వర్యంలో 240 మంది లబ్దిదారులను 18 నెలల క్రితం ఎంపిక చేసి ఇప్పటివరకు ఇండ్లు అప్పగించలేదని తెలిపారు. గతంలో కలెక్టర్, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలు ఇచ్చినట్లు ఆయన దృష్టికి తెచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో పెండింగ్‌లో ఉన్న వివిధ పనులన్నీ పూర్తి చేసినందున వెంటనే ఇండ్లు లబ్దిదారులకు అప్పగించాలని కోరారు. లబ్దిదారులు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, దయచేసి ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్‌ని కోరారు. డబల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరసింహ, కోశాధికారి శ్రీనివాసులు, బాలకృష్ణ, లబ్ధిదారులు తెలిపారు.

పాఠశాల రికార్డులు తనిఖీ



వెల్దండ : మండల పరిధిలోని బార్కత్‌పల్లి, చేర్యాకర్ ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి చంద్రుడు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల సందర్శనలో భాగంగా పలు రికార్డులను, ఉపాధ్యాయుల విద్య భోధనను, తరగతుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. భోజనాలను పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకొని, వంట ఏజెన్సీ నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


వెల్దండ : మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో అభయ ఆంజనేయస్వామి, కాశి విశాలాక్షి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చిన్న వెంకట్ రెడ్డి, నర్సింహా రెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీను నాయక్, లక్ష్మీపతి నాయక్, సురేష్, కృష్ణ, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

'ఓటు వజ్రాయుధం లాంటిది'

మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డీఆర్డీఏ అధికారులు నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ తహసిల్దార్ తబిత, ఎంపీడీవో కోటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, డీఆర్డీఏ అధికారులు అరుణ దేవి సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌తో నాకు అనుబంధం

- సినీ నటుడు విజయ్ దేవరకొండ



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్‌తో నాకు ఎంతో అనుబంధముందని సినీ హీరో విజయ్ దేవరకొండ వెల్లడించారు. తాతయ్య ఇక్కడే ఉద్యోగం చేస్తున్న సమయంలో మా అమ్మ, మేనమామ ఇదే పాఠశాలలో ఒక ఏడాది చదివారని తెలిపారు. గురువారం కొల్లాపూర్‌లో నిర్వహించే ఆర్ఐడీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఉదయాన్నే విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఉత్సవాల సందర్భంగా జనగామకు చెందిన మహిళ కళాకారిణి తలపై బోనం కుండతో కోలాటాలు వేస్తూ ముష్టిపల్లి కోలాటం మహిళ కళాకారులు, లంబాడి మహిళల నృత్యాలు, గంగిరెద్దు ఆటలు కళాకారులు నృత్య ప్రదర్శనలు, రాజా బంగ్లా ముందు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. సినీ నటుడు దేవరకొండ కోసం బంగ్లా ముందు ఏర్పాటు చేసిన స్టేజ్‌పై విద్యార్థులతో రెండు నిమిషాలు మాట్లాడి అక్కడి నుంచి శిథిల వ్యవస్థలో చేరుకొని ఉన్న ఆర్ఐడీ హైస్కూల్‌ను పునర్నిర్మాణం కోసం స్వచ్ఛందంగా నిధులను సమకూర్చిన మై హోమ్ రామేశ్వరరావుతో కలిసి పాఠశాలను విజయ్ దేవరకొండ ప్రారంభించారు. పాఠశాలలోని తరగతి గదులను చూసి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం రాజా బంగ్లాలో ఉత్సవాల కమిటీ చైర్మన్ డాక్టర్ కటికనేని సాయి ప్రసాద్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజా బంగ్లాలో సభస్థలికి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ప్రతి ఏడాది పంటలు చేతికి రాగానే సింగోటం లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు సమర్పిస్తుండే జ్ఞాపకాలు గుర్తున్నాయన్నారు. ఈ ప్రాంతం చాలా నచ్చిందని ఇకనుంచి కొల్లాపూర్‌కు వస్తుంటానని తెలిపారు. ఒకే స్కూల్ నుంచి 14 మందిని వివిధ విభాగాల్లో వైస్ ఛాన్స్‌లర్లుగా అందించిన పాఠశాల గొప్పతనాన్ని గురించి కొనియాడారు. అనంతరం మై హోమ్ గ్రూప్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులు యశోద ఆస్పత్రి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్ రావు, ఢిల్లీ బిట్స్ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ రామ్ గోపాల్ రావు, ప్రొఫెసర్ జయరామ్ రెడ్డి, అందెశ్రీ తదితరులు మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో తిరుపాలు వెంకట దాస్ రచించి పాడిన పాట సీడీని విజయ్ రూపొందించిన డాక్యుమెంటరీని సినీ హీరో ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వాహకులు హీరో విజయ్‌ని ఘనంగా సన్మానించారు. 96 ఏళ్ల పూర్వ విద్యార్థులతో కలిసి ఆర్ఐడి గోల్డెన్ జూబ్లీ సంబరాలు చేయడంలో వండర్ వరల్డ్ ఆఫ్ రికార్డు ప్రతినిధి బృందం ధ్రువీకరణ పత్రం ఫీల్డ్‌ను కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ చైర్మన్ మేకల రమ్య నాగరాజు, వైస్ చైర్మన్ మైముద బేగం, ఖాదర్‌బాషా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

- టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నసీర్, శ్రీనివాసులు



నవతెలంగాణ-తిమ్మాజిపేట

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు(కేజీబీవీ) సిబ్బందికి, సర్వశిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారి పోరాటంలో భాగంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కేజీబీవీ తిమ్మాజీపేట పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.నసీర్, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కనీస వేతనాలను అమలు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేజీబీవీలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ నుంచి వర్కర్స్ వరకు పని చేస్తున్న ఉద్యోగులకు, సర్వశిక్షా ఉద్యోగులకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్‌తో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని, కేజీబీవీ సిబ్బందికి కూడా హెల్త్ కార్డ్ ఇవ్వాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ పోస్టును ప్రిన్సిపాల్‌గా మార్చాలని, పీఈటీ పోస్టును ఫిజికల్ డైరెక్టర్‌గా మార్చాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయకపోతే సమ్మెకైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ నిరసనలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత, ఉపాధ్యాయులు మంజులత, వెంకట్ లక్ష్మి, వేంకటేశ్వరమ్మ, అబిబునిసా, లావణ్య, కవిత, సంధ్యారాణి, మాధవి, కల్యాణి, శ్రీవాణి, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
నారాయణపేట
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

సామాజిక మాధ్యమాల్లో .. అనుచిత పోస్టులు చేయరాదు



- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చ గొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయం గాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిదంగా ఉన్న వాటిని సామాజిక మాధ్య మాలలో షేర్ చేసిన చట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ ని బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్పా వేరే రకంగా వినియోగించే వారిపై ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సో షల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

ఎల్సీడీసీపై శిక్షణ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం లెప్రసీ కెస్ డిటెక్షన్ కాంపియన్ (ఎల్సీడీసీ) పై మెడికల్ ఆఫీసర్లకు, సూపర్ వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె. సౌభాగ్య లక్ష్మి హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 2, 2024 నుంచి 15 డిసెంబర్ 2024 వరకు 15 రోజులు పాటు ఎల్సీడీసీ కార్యాక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న 581 మంది ఆశాలు పాల్గొని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి లెప్రసి అనుమానితు లను పరీక్షిస్తూ సర్వే చేయాలని, ఇందులో ఎవరైన అనుమానితులు కన్పిస్తే వారిని పీహెచ్సీలకు రెఫర్ చేయాలని, అక్కడ వైద్యాధికారులు పరిక్షించి లెప్రసి అని నిర్ధారణ అయితే వారికి ఉచితంగా మందులు సరాఫరా చేస్తారని తెలిపారు. రాష్ట్రం నుంచి వచ్చిన వెంకటేశ్వర చారి డీపీఎం మాట్లాడుతూ ఈ వ్యాధి అనునది మైకో బ్యాక్టీరియా లెప్రే అనే సూక్ష్మ జీవి ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. జె.సాయిరాం ప్రోగాం ఆఫీసర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2027 చివరి నాటికి ఫ్రీలెప్రసీ ఇండియా లక్ష్యంగా ప్రతిపాదించింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొని అనుమానితుల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వీర భద్రప్ప , డీపీఓ టీ.బిక్షపతి , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పబ్బం గడపడానికే విమర్శలు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్



నవ తెలంగాణ - నర్వ

బీఆర్ఎస్ నాయకులు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే ఉద్దేశ పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం నర్వ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పార్టీకి చెందిన నాయకులు, మాగనూర్ మండలంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన విషయాన్ని పూర్తిగా రాజకీయం చేస్తూ రాజకీయ పబ్బం గడపడానికి ప్రయత్నాలు చేస్తున్నరని విమర్శించారు. మఖ్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి, భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రజలను బీఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలు అదికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు నర్వ మండలానికి, మఖ్తల్ నియోజకవర్గానికి ఒక్క సాగునీటి ప్రాజెక్టు తీసుకురాక పోగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించే మఖ్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు స్థాయిని మరచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిపై చెస్తున్న విమర్షలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాంతియుతంగా ఉండే నర్వ మండలాన్ని బీఆర్ఎస్ నాయకులు కలుషితం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కటినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు యం రవీందర్ రెడ్డి, డీ కృష్ణ రెడ్డి, శరణప్ప, వివేక వర్ధన్ రెడ్డి, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, చంద్ర కాంత్, బీసం రవి కుమార్, బబ్లు, కావాలి అయ్యన్న, గడ్డం నర్సింహాతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందెపురాళ్ల పోటీలు



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో దాసరిపల్లి సవరమ్మ జాతర సందర్భంగా గ్రామంలో సందేపురాళ్లు ఎత్తే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , సర్పంచ్ నాగన్న, విజయ్ సింహ రెడ్డి, నవీన్ రెడ్డి , ఎం ఆర్ ఎఫ్ వెంకటేష్, పురుషోత్తం రెడ్డి, దయాకర్ , వీరేశ్, రంగన్న, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిమ్మప్పను నంద్యాల జిల్లా సంజామల మండలం పేరు సోముల గ్రామ లక్ష్మీ నరసింహస్వామి విష్ణు కంటి క్షేతం ఉపాసకులు రామ్మో హన్ స్వామి గురువారం మల్దకల్ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రం, చిత్రపటంలో స్వామీజీకి బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆదిశిలా క్షేత మహిమను స్వామీజీకి వివరించారు. అలాగే స్వామివారి బ్రహ్మోత్సవాలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు శేషం పల్లి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ కోరారు. గురువారం జిల్లా విద్యాధికారి, నారాయ ణపేట మండల విద్యాధికారి కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులను ఇవ్వాలని అన్నారు. ఫుడ్ పాయిజన్ పేరుతో మాగనూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్నా ఫుడ్ పాయిజన్ వలన తొలగించిన తర్వాత కూడా ఫుడ్ పాయిజన్ అయిందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కార కోసం జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల(ఆనంద నిలయం), ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎస్సీ ఆనంద నిలయంలో కలెక్టర్ అక్కడ విద్యార్థినులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించారు. అనంతరం డార్మెటరీకి వెళ్లి విద్యార్థినులకు సరిపడా దుప్పట్లు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం లోని మెనూ బోర్డును చూసి గురువారం నాటి అల్పాహారం కిచిడి ఉండగా విద్యార్థినులకు జీరా రైస్ వడ్డించిన విషయాన్ని గుర్తించిన కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. మెనూ ప్రకారం కాకుండా వేరే అల్పాహారం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇకపై క్రమం తప్పకుండా మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. తినడానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థినులకు సూచించారు. వంట





చేసే సిబ్బంది కూడా పరిశుభ్రత పాటించాలని, వంట గది, కూరగాయలు, స్టోర్ గది శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసే ముందు కూరగాయలు, బియ్యాన్ని శుభ్రంగా కడగాలన్నారు. అనంతరంసమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి విద్యార్థులు తింటున్న అల్పా హారాన్ని పరిశీలించి, అల్పాహారం ఎలా ఉం దని విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. బాలుర వసతి గృహంలో మాత్రం కిచిడి ఉండటంతో ఇక్కడ మెనూ ప్రకా రం ఇస్తున్నారు.. ? బాలికల వసతి గృహంలో ఎందుకు ఇవ్వలేదని మరోసారి వార్డెన్‌ను ప్రశ్నించారు. వంటగదికి వెళ్లి సరకుల నాణ్యతను చూశారు. వంటచేసే సిబ్బంది చేతి తొడుగులు, హెడ్ క్యాప్ లను ధరించి, శుభ్రమైన చేతు లతో వంట చేయాలన్నారు. వసతి గృహంలో నాలుగు రోజులుగా నీరు రావడం లేదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి నీటిని సరఫరా చేయించాలని వార్డెన్‌ను ఆదేశించారు. వసతి గృహాలకు బయటి నుంచి తెస్తున్న ప్యూరి ఫైడ్ వాటర్ నమూనాలను తీసుకుని పరీక్ష చేయించాలని సూచించారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

నవ తెలంగాణ - ఊట్కూర్

మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబే ద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే సమాజంలో కుల వివక్షత, అంటరానితనం నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు . మహిళలకు విద్య అందించడంలో బాగంగా తన భార్యకు విద్యను బోధించి సమాజంలో ఆడపిల్లలకు చదువు చెప్పించేందుకు కృషి చేశారన్నారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వారీ మార్గంలో మనమంతా కలిసి కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎమ్ఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. హాజమ్మ, నరసమ్మ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కే. శంకర్, భరత్ ,సమాజిక కార్యకర్త కే నారాయణ, సా యిలు, మాల కృష్ణయ్య , వెలుగు సీసీ ఆంజనేయులు , ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే చౌరస్తాలో వివిధ ప్రజా సంఘాల , రాజకీయ పార్టీల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జీవిత చరమాంకం వరకు కృషి చేసిన మహనీయుడు అని, 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలను కలుపుకున్నాడని అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అని, పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభి ంచార న్నారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని ఆయన సేవలను కొని యా డారు. ఇలా సమాజంలో మానవులు సమాన త్వంగా బతకాలని మానవ హక్కుల కోసం కొట్లాడిన గొప్ప సాంఘిక సంస్కర్త అని ఆయన ఆశ సాధనలో మన మందరం నడవాలని కోరారు. 1873లో సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రెట్యతులు, కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడని తెలిపారు. ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మా పూలే తన గురువు అని డా బీ.ఆర్. అంబేద్కర్ ప్రకటించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎరుకలి హక్కుల పోరాట నాయకుడు వెంకటయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొల్లప్ప, దత్తాత్రేయ అడ్వకేట్ లు, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు జీర్ణల్ నాగేష్, బీసీ.ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు గౌడ్, కోశాధికారి రంగప్ప యాదవ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే సంఘ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బెడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు,టీవీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాలల సింహగర్జన.. సభను జయప్రదం చేయండి

- మాలమహానాడు మక్తల్ మండల అధ్యక్షుడు బండారిబాలు



నవతెలంగాణ - మక్తల్

డిసెంబర్ 1 పెరేడ్ గ్రౌండ్లలో జరిగే మాలల సింహ గర్జన సభకు భారీ ఎత్తున మాల సోదరులు కదిలి రావాలని మాల మహానాడు మక్తల్ మం డల అధ్యక్షుడు బండారి బాలు వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో బండారి కథలప్ప, బండారి ఆనంద్, బండారి భీమేష్, బండారి రవి, బండారి మల్లేష్, బండారి పెద్ద మాదేవ్, బండారి చిన్న మాదేవ్, కొప్పుల ఉదయ్, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాల చెన్నప్ప, బ్యాగరి నరసింహ, బండారి మని, బండారి నాని, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక



నవ తెలంగాణ - క్రిష్ణా

సంగారెడ్డి జిల్లా షఉటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల షఉటింగ్ బాల్ పోటీలో మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారనీ పాఠశాల పీఈటీ బీ. గోపాలం గురువారం తెలిపారు, అక్టోబర్ 3,5 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి షఉటింగ్ లో విద్యార్థులు విశాలి, శిరీష, కావేరి, నవిత, అర్చన, అరవింద్ పోటీపడి క్రీడా ప్రతిభను నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు నాలుగో స్థానం పొందారని పేర్కొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విక్రాంత్, పీఈటీ గోపాలం పాఠశాల జీహెచ్ఎం నిజాముద్దీన్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కే అర్చన ను జాతీయస్థాయి జూనియర్ షఉటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ విద్యార్థిని ఆయన అభినందిస్తూ వెస్ట్ బెంగాల్ కొలకత్తాలో డిసెంబర్ 25 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి పోటీలలో అర్చన పాల్గొంటుందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు కృషి చేసిన పాఠశాల పీఈటీ డీఆర్ మీనా కుమారిని, బీ గోపాలంలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో రెండు శాతం కోట లభిస్తాయని ,సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ మీనా కుమారి, కురుమయ్య జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్, మాధవి, రమేష్, గాయత్రి, తిమ్మప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సమీపాన వద్ద ఉన్న భాగ్యలక్ష్మికాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో నారాయణపేట డీఎస్పీ నల్లుపు లింగయ్య , రూరల్ ఎస్ఐ రాముడు తెలు సుకొని సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆర్. శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ

నవ తెలంగాణ - అలంపూర్

విద్యార్థినీ, విద్యార్థులు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలంపూర్ తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ అన్నారు. గురువారం అలంపూర్ మండల పరిధిలోని బుక్కాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోన్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ విదాయర్థులు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని సూచించారు. విద్యా ర్థుల కదలికలను ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు గమనిస్తూఉండాలని అన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో సూచించబడిందని తెలిపారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపి ంచిన మౌలిక సుత్రాల పట్లఅవగాహన ఉండాలని సూచించారు. అంతకుముందు జడ్జీని పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, న్యాయవాదులు తిమ్మారెడ్డి , శ్రీధర్ రెడ్డి నాగరాజు యాదవ్, గజేందర్ గౌడ్, ఆంజనేయులు, శ్రీని వాసులు, పాటశాల ప్రధానోపాద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12 వేల భృతి ఇవ్వాలి : ఏఐపీకేఎంఎస్



నవ తెలంగాణ - ఊట్కూర్

అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. వ్యవసాయ కూలీలకు రూ. 12000ల జీవన భృతిని తక్షణమే అందించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సలీం, మండల అధ్యక్షులు చెన్నప్ప, కే మల్లేష్ అన్నారు. గురువారం ఉట్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 85శాతం చిన్న,సన్న కారు రైతుల్లో 50శాతంకు పైగా వ్యవసాయ కూలీలు ఆధారపడి బతుకుతున్నారని, వీరికి ఏడాది పొడవునా పని దొరకటం లేదన్నారు.దీంతో గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోవడం తప్పనిసరి అవుతున్నదని పేర్కొన్నారు. వలస వెళ్లిన చోట అడ్డ కూలీలుగా శ్రమ చేస్తూ గోడ్డు చాకిరీ చేసి అర్ధాకలిని తీర్చు కుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.45 లక్షల కోట్ల బడ్జెట్లో,రూ. 2.91 లక్షల కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బడ్జెట్లో గాని వ్యవసాయ కూలీలకు కేటాయించిందేమీ లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో తామే అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు రూ. 12,000 జీవన భృతి ఇస్తామని, ఆరు గ్యారెంటీలలో హామీ ఇచ్చారన్నారు. ఏడాది సంబురాలు చేసుకుంటున్న సందర్భంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కూలి ద్వారా వచ్చే ఆదాయం పైనే బతికే వ్యవసాయ కూలీలు మూడెకరాల లోపు ఉండే వ్యవసా యదారులు కూలిపైనే ఆధారపడి బతుకు తున్నారన్నారు. కూలీల జీవన పరిస్థితులు ఘోరంగా మారాయని, ప్రభుత్వం ఇస్తున్న బీడీ గీతా చేనేత కార్మికులకు ఇచ్చే విధంగానే వ్యవసాయ కూలీలకు జీవన భృతి కింద సంవత్సరానికి రూ.24 వేల ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి పది నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇచ్చిన హామీ మేరకు..రూ.12000 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. రైతు సంఘం మండల కార్యదర్శి సీ. అంజప్ప, చిన్న బాలు, పీవై ఎల్ నాయకుడు కృష్ణ ,కార్మిక సంఘం నాయకురాలు రఫీయా బేగం ధర్నాకు మద్దతు తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ చింతరవికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కనకా రాయుడు ,ఈ లింగప్ప, రాజేశ్వరిలతో పాటు పులిమామిడి , బిజ్వార్ , ఉట్కూర్ ,పెద్దపోర్ల ,మల్లేపల్లి ,ఓబులాపూర్ వివిధ గ్రామాల కూలీలు పాల్గొన్నారు.

రైతు పండుగకు తరలిన రైతులు, నాయకులు



క్రిష్ణా : మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ప్రజాపాలన దినోత్సవ రైతు పండుగకు మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రత్యేక బస్సులో బయలుదేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావడంతో ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా రైతు సంబురాలను జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో ప్రతి రైతు పాల్గొనాలని ఆధునిక వ్యవ సాయ పద్ధతులను క్రొత్త వంగడాలను రైతులు పండించే విధంగా అవ గాహన పెంపొందించు కోవాలని గ్రామాల రైతులను ఆహ్వానించింది. ఈ కార్యక్ర మంలోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె సురేష్ , ఏఈఓ అభిలాష్, సు నీల్, వాకిటినారాయణ,ప్రతాప్,వాకిటిభీమశంకర్,శరణప్ప జిందప్ప బయలుదేరారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

జిల్లాస్థాయి చెకుముఖి.. సైన్స్ టాలెంట్ టెస్ట్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయ రాజు హాజరై చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయి విజేతలుగా ఎంపికైన తెలుగు మీడియంలో జెడ్పీహెచ్ఎస్ మార్లబీడు, ఇంగ్లీష్ మీడియంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ గద్వాల, రెసిడెన్షియల్ విభాగంలో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ గట్టు, ప్రైవేట్ స్కూల్ విభాగం లో ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ ఎర్రవల్లి, జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కాంతమ్మ చేతుల మీద విద్యార్థులకు సైన్స్ పుస్తకం తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి విద్యార్థులను గైడ్ టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచే చిన్న చిన్న ప్రయోగాలు చిట్టి ఆలోచనలు చేయడం వల్ల భవిష్యత్తులో భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా విద్యాధికారి కాంతమ్మ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక చేసే సేవలను ప్రశంసిస్తూ ఇలాంటి టాలెంట్ టెస్ట్ ల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తి పెంపొందిస్తాయి అలాగే పోటీ పరీక్షలో ఏ విధంగా రాయాలని తెలుస్తుందని, సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి, అభిరుచి కలుగుతుందని, సమాజంలో మూఢనమ్మకాలను నివారించడానికి, శాస్త్ర దృక్పథాన్ని పెంపొందించడానికి, జన విజ్ఞాన వేదిక చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, అధ్యక్షులు బీ.ఋషిరాజు, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కోశాధికారి హెచ్. వేమారెడ్డి,చెకుముకి కన్వీనర్ టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు ఎల్ల స్వామి, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న,ఎన్‌జీసీ అధికారి ఎస్.శ్రీధర్,జేవీవీ సభ్యులు ఉప్పల శ్రీనివాస్‌రెడ్డి ,జిల్లా సమన్వయకర్త టీ.హంపయ్య, టీబీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.రజిని కుమార్, కోశాధికారి హెచ్.పుల్లయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

గెల్లు శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామకం

- బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గెల్లు శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం అని బీఆర్ ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పలయ్య అన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితుల్లో ఉండండం ఈ రాష్ట్రానికి సిగ్గుచేటన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్వీ జోలికి వస్తే ముఖ్యమంత్రిని రాష్ట్రంలో ఎక్కడికక్కడే అడ్డుకుంటామని అన్నారు. రాష్ట్రంలో నిత్యకృత్యంగా జరుగుతున్న ఫుడ్ పాయిజాన్ సంఘటనలపై బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించడం దీనికి సంకేతమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ప్రజల సంక్షేమంపై,విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి ఉంటే మాగనూరు పాయిజన్ ఘటన మూడోసారి పునరావృతం అవడం అంటే ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. అలాగే వాంకిడి గురుకుల పాఠశాలకు చెందిన శైలజ అనే అమ్మాయి వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని, అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి 48 మంది విద్యార్థుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలల వ్యవస్థలపై , విద్యార్థుల సమస్యల పై నిత్యం పోరాడే బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్ అప్రజాస్వామికం అన్నారు. ఈ ప్రజాస్వామికి అరెస్టును నాంపల్లి కోర్టు ప్రభుత్వానికి మొట్టికా యలు వేసి బెయిల్ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు, ఖాజావలి, మాధవ్, బీఆర్ఎస్వీ పీజీ సెంటర్ అధ్యక్షులు ఓంకార్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మహబూబ్‌నగర్‌కు ముఖ్యమంత్రి రాక

నవతెలంగాణ - ఇటిక్యాల

ఈ నెల 30న (శనివారం) పాలమూరు గడ్డపై నిర్వహించే రైతు అవగాహన సదస్సుకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ కోరారు. మధ్యాహ్నం 3 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే అవగాహన సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. అల్లంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు, రైతులు అధిక సంఖ్యలోపాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

మాకు న్యాయం చేయండి సారూ..

నవతెలంగాణ - మల్దకల్




కోడెదూడ విషయంలో అకారణంగా ఇంటి పక్క వారు కుమ్మరి కిష్టన్న, కుమ్మరి చంద్రన్న, కుమ్మరి పరుశురాముడు,కుమ్మరి పురుషోత్తం, విజయ్, శంకరమ్మలు తమపై దాడి చేశారని , వెంటనే వారిని అరెస్ట్ చేయాలని కుమ్మరి బుచ్చన్న గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుచ్చన్న పోలీసులను కోరారు. దాడిలో కుమ్మరి ఆంజనేయులు, కుమ్మరి జమ్ములమ్మలపై దాడి చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ఈ రకమైన దాడు లకు పాల్పడ్డారని పోలీసులకు తెలియజేశాం అప్పుడు ఊరు పెద్ద మనుషుల మాటలు విని కేసు వాపస్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం కుమ్మరి బుచ్చన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మిగతావారికి కూడా గాయాలయాయని అకారణంగా దాడికి చెసి, బెదిరింపులకు పాల్పడమే గాక చంపుతామని బెదిరిస్తున్నారని వెంటనే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో మమ్ములను కచ్చితంగా చంపుతారని ఆందోళన వ్యక్తం చేశారు . వెంటనే దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశాలతో డీపీఆర్ఓ ఆరిఫ్ యుద్దీన్ సారథ్యంలో తహసీల్దార్ టీ.నరేందర్ డిప్యూటీ తహసీల్దార్ నందిని, ఆర్ఐ బీమ్ సేన్ రావుల ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళా బృందంచే ఇటిక్యాల మండలంలోని ఉదండాపురం, షాబాద్ గ్రామాలు పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలపై ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు 19 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, ప్రజలు అధికారులు, కళాకారులు భూపతి , రమదేవి , హజ్రత్ , కృష్ణ స్వామి , కవిత , కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నెల 29, 30 తేదీలలో రైతు అవగాహన, రైతు పండుగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబంధించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, యాంత్రీకరణ, విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అన్నింటిపై రైతులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో గల రైతు క్లస్టర్ల నుంచి రైతులను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు తమతమ మండలాలలోని క్లస్టర్ల వారీగా రైతుల జాబితాను సిద్ధం చేసి సకాలంలో కార్యక్రమానికి చేరుకునే విధంగా వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, భోజన సదుపాయాలను కల్పిస్తూ సురక్షితంగా సభకు తరలి ంచాలని అన్నారు. రైతులను తరలించేందుకు ఆర్టీసీ విభాగం వారు అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనా రాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో తప్పులు లేకుండా చూడాలి ..

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను, ఆన్-లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు.కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఇంటింటి సర్వే ఆన్- లైన్ నమోదు



ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీని ఆపరేటర్లు తప్పులు దొర్లకుండా నిర్వహించేందుకు ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా వారి దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. అవసరమైతే అదనంగా ఆపరేటర్ల సంఖ్యను పెంచుకొని కంప్యూటర్లు, ల్యాప్ ట్యాప్ లు, ట్యాబ్‌లతో ప్రతిరోజు సాయంత్రం పారదర్శకంగా పనులు చేపట్టాలన్నారు. డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం, గ్రామీణ ప్రాంతాలలో వలసలు వంటి కార ణాలవల్ల అసంపూర్తిగా ఉన్న సర్వేను పూర్తి చేసేందుకు వారి ఫోన్ నెంబర్లు సేకరించి ఫోన్ చేసి వివరాలు సేక రించి పూర్తి చేయాలన్నారు.నిర్దిష్ట సమయంలో సర్వే నమో దు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, డీపీఓ శ్యామ్ సుందర్, ఎంపీడీవోలు,ఏపీఓలు,ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

అంతరాలులేని సమాజమే పూలే లక్ష్యం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్


జోగులాంబ గద్వాలలో..


అలంపూర్‌లో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అంతరాలులేని సమాజ నిర్మాణమే పూలే లక్ష్యం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్ అన్నారు. బడుగుల పితామహుడు, సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతిని పురస్కరించుకుని గురువారం జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. కురువ విజయ్‌కుమార్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేసాడని ఆయన సేవలను కొనియాడారు. 1873 సెప్టెంబర్ 24న, ఫులే తన అనుచరులతో కలిసి, అణగారిన కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డ వ్యక్తి ఫూలే, ఆయన భార్య సావిత్రీబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా పిలవ బడ్డారన్నారు. ఫూలే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని, అదేవి దంగా ఫులే బాలికల కోసం మొట్టమొదటి పాఠశా లను 1848లో పూణేలో ప్రారంభించారన్నారు.వితంతువుల కోసం ఒక నివాస గృహాన్ని కూడా స్థాపించాడని ఫులే చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నేటి సమాజం ఫూలే, సావిత్రీబాయి ఫూలే ఆలోచనా విధానాలను కొనసాగించాలని తద్వారా సమసమాజ స్థాపనకు పునాథులు కావాలని ఆకాంక్షించారు.

పీజీ కళాశాలలో..

స్థానిక నది అగ్రహారం పీజీ కళాశాల గద్వాలలో మహాత్మ జ్యోతిబా పూలే వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకటొరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు.దేశంలో మొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసి మహిళోద్ధరణకు పాటు పద్దారని ప్రశంసించారు.ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, గణేష్, రంగారెడ్డి, నవీన్ గౌడ్, డా. మహేందర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - అలంపూర్

అణగారిన వర్గాల అభ్యున్నతికి.. కృషి చేసిన నాయకుడు జ్యోతిబాపూలే అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. గురువారం కేవీపీఎస్ సమసమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. అలంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ శూద్రులు, అతిశూద్రులు ఎదుర్కొం టున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యల పై కూడా పూలే పోరాడారని, సామాజిక, ఆర్థిక దోపిడీకి గురైన అట్టడుగు కులాల ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. పూణే ప్రజల చేత మహాత్మా అన్న బిరుదు పొందిన పూలే 11 ఏప్రిల్ 1827 పూణేలో పుట్టారని, 28 నవంబర్ 1890లో మరణించారని గుర్తుచేశారు. 1848లో మహిళల కోసం పాఠశాలలు స్థాపించారని, వితంతువు పునర్వివాహాలు జరిపించారని, బాల్య వివాహాలను రద్దు చేయించారని, సతీసహగమనం వ్యతిరేకించిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ సేవా ట్రస్టు డైరెక్టర్లు వెంకట్రామయ్య శెట్టి, గురుదేవ పాఠశాల కరస్పాండెంట్ నందు, లెక్చ లేర్ రాజు, ఆశన్న, నరసింహ, కేవీపీఎస్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటస్వామి, నాగరాజు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు అయ్యప్ప, మౌలాలి, గంగన్న, శ్రీను,మాలిక్‌భాష,రఫీ, మద్దిలేటి, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ యూ. గోపాల్ అన్నారు. గురువారం మండలంలోని సద్దాలోనిపల్లి గ్రామంలో జోతిరావుపూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశ గతిని మార్చి అణచి వేయబడ్డ వర్గాలకు చదివే మూలం అని చదువు వల్లనే సంస్కారం వస్తుందని, చదువుకోవడం వల్ల మనిషికి జ్ఞానవంతుడు అవుతాడని తెలిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు.అలాగే స్త్రీ విద్యకు స్థాపకుడు , బీసీల అరాధ్య దైవం , మహాత్మ బిరుదాంకితుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.

నవతెలంగాణ - గట్టు

మహాత్మా జ్యోతిరావు పూలే 137 వ వర్ధంతిని పురస్కరించుకొని పజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవైపీ జిల్లా కార్యదర్శి కరెప్ప మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ పాలనలో దళితులు, ఆదివాసీలు, మైనా ర్టీల పై హత్యలు, అత్యాచారాలు ఎక్కువ య్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ , ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మదా , ఆంజనేయులు, కేవీపీఎస్ రాష్ట్ర సభ్యులు గట్టు మారెన్న, భీమన్న , బజారి తాయన్న , నారాయణ , తిమ్మప్ప , మోనేష్ తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..


గట్టులో..

రేపు రైతు అవగాహన సదస్సు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 30న (శనివారం)నిర్వహించే రైతు సదస్సుకు జోగులాంబ గద్వాల జిల్లా రైతులు అధిక మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, కార్యదర్శి నర్సింలు తెలిపారు. రైతు సదస్సులో నూతన వంగడాలు, ఎరువుల వినియోగం తదితర విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందుకోసం స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

రూ.2.10 కోట్ల మార్కెట్ ఫీజు వసూలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2024 - 25 సంవత్సరానికి గాను గద్వాల వ్యవసాయ మార్కెట్ ఫీజును రూ.5.11కోట్లు వసూలు చేయాలని నిర్ధారించగా 2024 ఏప్రిల్ నుంచి నవంబర్ 26 వరకు రూ.2.10 కోట్లు వసూలు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, కార్యదర్శి నరసింహులు తెలిపారు. గద్వాల వ్యవసాయం మార్కెట్లోని ట్రేడర్లు, చెక్ పోస్టులవద్ద వసూలు చేసినట్లు తెలిపారు.

మహిళా కబడ్డీ జట్టు ఎన్నిక

నవతెలంగాణ - మల్దకల్

జిల్లా కబడ్డీ అసోసియేషన్(అడహక్) ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్‌ను గురువారం తేరుమైదానం గద్వాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కన్వీనర్ అబ్రహం జిల్లా అడహక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డీకే. స్నిగ్ధరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కబడ్డీ క్రీడా అనేది శారీరక మానసిక సమన్వయానికి సంబం ధించిన క్రీడా అని, జోగులాంబ గద్వాల జిల్లాకు జాతీయ స్థాయిలో పేరు తీసు కువచ్చిన క్రీడాకారిణిలు మన దగ్గర ఉండడం మనకు గర్వకారణం అన్నారు. ఇప్పుడు జరగబోయే సెలక్షన్ ట్రయల్స్‌లో చక్కటి ప్రదర్శనను కనబరిచి రాష్ట్రస్థాయిలో మన జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆకా క్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కృష్ణవేణి రామా ంజనేయులు, బండల పద్మావతి వెంకట్రాములు, ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ విజయ్ , కౌన్సిలర్ బండల పాండు, పి డి నగేష్, రాజారెడ్డి , జిల్లా అడహక్ కబడ్డీ అసోసియేషన్ ఆర్గనై జింగ్ కమిటీ సభ్యులు తిరుపతి, రజినీ కాంత్, సర్వేశ్వర్ రెడ్డి, కొత్త సురేష్, రాజశేఖర్,మంజునాథ్, పీఈ టీ లు రాధ, రేష్మ, శాంతి, మోహన్ బాబు, దౌదర్పల్లి రాము, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మహిళా క్రీడాకారిణిలు పాల్గొన్నారు.



సత్వరమే పెండింగ్ కేసులను పరిష్కరించాలి : ఎస్పీ టీ శ్రీనివాస రావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లో ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, విచారణ/దర్యాప్తు పూర్తయిన కేసులలో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ ఎస్పీ టీ శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హల్‌లో పోలీస్ అధికారులతో ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ పోలీస్ స్టేషన్‌ల వారీగా గత నెలలో నమోదైన కేసులు, యూఐలో ఉన్న కేసులను పరిశీలించారు. అందుకు సంబంధించి కేసు దర్యాప్తులో పారదర్శకంగా విచారణ చేపట్టాల్సిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. యూఐ ఉన్న కేసులలో త్వరగా విచారణ చేపట్టి కోర్టులలో చార్జీ షీట్ వేసి త్వరగా సీసీ (కోర్టు క్యాలండర్) నెంబర్‌లు పొందాలని సూచించారు. ఆయా కేసులలో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని, మనోపాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో 6 గురికి జైలు శిక్ష పడినందున అందుకు కృషి చేసిన అధికారులను అభినందించారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని , సరి హద్దు రాష్ట్రాలలో ప్రాపర్టీ నేరాల గ్యాంగ్ లకు సంబంధించిన సమాచారం సేకరించి ఆ దిశ గా కేసుల ఛేదనపై దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌లకు కొత్త సిబ్బంది వస్తున్నందున బీట్ గస్తీ ల సంఖ్య పెంచి ఎట్టి పరిస్థితుల్లో ప్రాపర్టీ నేరాలు జరుగకుండ పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలు ఉండాలనీ , పని చేయని వాటిని పునరుద్ధరించాలని సూచించారు. నమోదైన కేసులలో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ , యూఐ సులలో పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టులో చార్జి షీట్ వేయాలని సూచించారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల వివరాలు పరిశీలించారు. ఇట్ అండ్ రన్ కేసులలో మిగిలిన కేసులలో ట్రెస్ ఔట్ కానీ వాహనాలను గుర్తించి కేసులను ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో గౌరవంగా మెలిగేలా రిసెప్షన్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని, కోర్టు అధికారులతో రోజు మాట్లాడుతూ కోర్టులో సంబంధిత కేసుల వివరాలు అప్డేట్ అవుతూ ఉండాలనీ, ఈ నెల 30న మహబూబ్‌నగర్ లో జరిగే రైతు అవగాహన సభకు పోలీస్ బందోబస్తుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎంటీ సెక్షన్ లో వెహికల్ మెంటనెన్స్, డ్రైవింగ్‌లో మంచి ప్రతిభ కనబరచిన ధరూర్ వెహికల్ డ్రైవర్ జగన్,ఆలంపూర్ సర్కిల్ ఆఫీస్ డ్రైవర్ రవీందర్ రెడ్డి లకు క్యాష్ రివార్డ్ అందజేశారు.

జిల్లాలో అత్యాధునిక..
డ్రోన్ కెమెరా వ్యవస్థతో పోలీస్ నిఘా

జిల్లా లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరా వ్యవస్థ ద్వారా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రాపర్టీ నేరాలు జరుగకుండా నిఘా ఉంచడం, అక్రమ రవాణా,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై నిఘా ఉంచడం భారీ బహిరంగ సభలు, జాతరలు, ట్రాఫిక్,పోలీస్ బందోబస్తు, నిమజ్జనంను పర్యవేక్షించడం కోసం డ్రోన్ కెమెరా వ్యవస్థ ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ, అందుకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని నియమించడం తో పాటు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పగలు, రాత్రి సమయాలలో కూడా ఏ



ప్రదేశాన్ని అయిన 5 కిలోమీటర్ల రేడియస్ వరకు, నేరుగా అయితే 15 కిలోమీటర్ల వరకు క్లియర్‌గా చూపించగలుగుతుందని, ఇతర సీసీ కెమెరాల మాదిరి కేసులలో రుజువుకు ఉపయోగపడే విధంగా డ్రోన్ వ్యవస్థ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. అందుకు సంబంధించిన డ్రోన్ వ్యవస్థ పనీ తీరును జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలసీ పరిశీలించారు. ఈ సమవేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు, ఆర్ ఐ వెంకటేష్, డీసీ ఆర్బీఎస్సై రజిత ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక వేదిక అధ్యక్ష కార్యదర్శులుసురేందర్ రెడ్డి,కడియాల మోహన్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సలహాదారులు రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, గడ్డమీద గోపాల్ ,కొత్తగాల్ల రామాంజనేయులు, వరద గాలిఅన్న తదితరులు పాల్గొన్నారు.



గుండెపోటుతో పూజారి మృతి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రం చెలిమిళ్ళ కిష్టారెడ్డిపేట కు చెందిన వేణుగోపాలస్వామి ఆలయ పూజారి శ్రీనివాస్ (55) గుండెపోటుతో మృతి చెందారు. గురువారం సాయంత్రం దేవాదాయ భూమిలో మినుముల పంటకు నీరు పెడుతుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలి పడిపోయాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కిష్టారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయంలో పూజారిగా పనిచేస్తూ పూర్వకాలం నుండి దేవాదాయ భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తారు.ఈ క్రమంలో పొలానికి నీరు పెడుతుండగా అక్కడే గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు.

వడ్ల కుప్పల పైకి వెళ్లిన ద్విచక్ర వాహనం

-వ్యక్తులు గాయాలు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలం తిర్మలాయ పల్లె గ్రామానికి చెందిన సంపత్, చినరాజుకి మదనాపురం మండలం దుప్పల్లి గ్రామ శివారులో గురువారం రాత్రి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కురుమూర్తి జాతర నుండి స్వగ్రామానికి వెళ్తున్న వీరు దుప్పల్లి,కొత్తపల్లి మధ్యలో ఉన్న వడ్ల కుప్పల పైకి వారి ద్విచక్ర వాహనం వెళ్లి అదుపు తప్పడంతో సంఘటన చోటు చేసుకున్నట్లు సూచించారు.వారిని వెంబడే మదనపురం లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్లు వెల్లడించారు.

పందులతో రైతులకు పరేషాన్

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం నెల్విడి గ్రామ స్టేజి సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో ఎండబెట్టిన వరి ధాన్యం వరాహాల పాలు అవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పంటను పండించిన రైతుకు మిగిలేది ఏమీ లేకుండా పోతోందని వాపోతున్నారు.ప్రభుత్వం చేస్తున్న సూచనల కోసం ధాన్యాన్ని ఎండబెడుతూ మ్యాచర్ కోసం ఎదురు చూస్తుంటే పందులు వచ్చి పరేషాన్ చేస్తున్నాయని అంటున్నారు.ఎంత మొత్తుకున్నా కాపలదారులు వాటిని పట్టించుకోకుండా వదిలిపెట్టడం మంచిది కాదని విమర్శిస్తున్నారు. పందుల బెడద వల్ల ఇబ్బందులు పడకుండా అధికారులు అయినా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



రైతుసదస్సు దృశ్యమాలిక

- మూడు రోజులపాటు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని అమిస్తాపూర్‌లో రైతు సంబరాలు
- హాజరైనా మంత్రులు
- 30న జరిగే రైతుల సభలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన





రాష్ట్రవ్యాప్తంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చే కొత్త వంగడాలతో కొత్త వ్యవసాయ విధానాలతో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహి స్తామని మంత్రులు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయితున్న సందర్భంగా మూడు రోజులపాటు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని అమిస్తాపూర్ గ్రామంలో జరుగుతున్న రైతు సంబరాలను ఆయన ప్రారంభించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్





















